# ఆంతరిక జీవితానికి కొన్ని మార్గదర్శక సూత్రాలు



# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | ఆంతరంగపు పిలుపు | ..... | 1 |
| 2. | ఆధ్యాత్మిక జీవనమునకు అంతరాయములు | ..... | 24 |
| 3. | ఆధ్యాత్మిక జీవనమునకు దోహదకారులు | ..... | 41 |
| 4. | వివేక వైరాగ్యములు, షట్సంపత్తి, ముముక్షుత్వము | ..... | 54 |
| 5. | జపసాధన | ..... | 70 |
| 6. | వాసనలను నియంత్రించటం ఎలా? | ..... | 84 |
| 7. | అహంకారమును నిర్మూలించటం ఎలా? | ..... | 96 |
| 8. | మనస్సు – శరీరముల పవిత్రీకరణ | ..... | 113 |
| 9. | ఆత్మసాక్షాత్కారానికి ఇంద్రియ నిగ్రహమే మూలసూత్రం | ..... | 129 |
| 10. | పాశ్చాత్య మహర్షులు చూపిన మార్గం | ..... | 147 |
| 11. | అనంత తత్వంతో శ్రుతి కలిపి జీవించుట | ..... | 172 |

## 1

# ఆంతరంగపు పిలుపు

శ్రీరామకృష్ణ మఠ సాంప్రదాయానుసారం మంత్రదీక్ష తీసుకున్న భక్తులు చాలామంది ఉన్నారు. "మేము మంత్రదీక్ష స్వీకరించాంగానీ ఆధ్యాత్మిక పథంలో అభివృద్ధి ఏమీ సాధించినట్లు అనిపించడం లేదు – కారణం ఏమిటి?" అని వారు అడుగుతూ ఉంటారు. ఈ ప్రశ్నకు సమాధానంగా, లక్ష్యసాధనకు సరియైన తీవ్రత కావాలన్నదే ప్రప్రథమంగా చెప్పవలసి ఉంటుంది. మనలో చాలామందికి లౌకికమైన కోరికలు తీర్చుకోవటమే లక్ష్యంగా ఉంటుంది. చాలామంది డాక్టర్లు, ఇంజనీర్లు, పరిపాలనాధికారులు, గొప్ప వర్తకులు కావాలని అనుకుంటారు. కానీ మన పరమగమ్యము, ఈ జీవితంలోనే పరిపూర్ణత్వాన్ని పొందుట లేక ఆత్మసాక్షాత్కారం లేక భగవత్సాక్షాత్కారం పొందుట. భగవంతుని పొందినప్పుడు మాత్రమే మన నిజతత్వమైన, సచ్చిదానంద తత్త్వాన్ని గ్రహించగలుగుతాము. మానవ జీవిత పరమగమ్యం ఇదే అయినప్పుడు ఆత్మసాక్షాత్కారం పొందేందుకు, మన ఇష్టదైవానికి ప్రతినిధిగా భాసిల్లే సద్గురువు ద్వారా ఆ గమ్యసాధనకు తగు మార్గాన్ని తెలుసుకోగలిగిన అదృష్టం లభిస్తే, లక్ష్యాన్ని, సులభంగా సాధించవచ్చు.

ఈ పరమగమ్యాన్ని పొందాలని ఎవరు ప్రయత్నిస్తారు? ఎవరికైతే "ఆంతరంగపు పిలుపు" వినిపిస్తుందో వారే ప్రయత్నిస్తారు.

వివేకానంద స్వామి, తన గురువైన శ్రీరామకృష్ణుని దర్శించినప్పుడు రెండు పాటలు పాడారు. ఆ పాటలు విని శ్రీరామకృష్ణులు అపరిమితానందాన్ని పొందారు.

ఆ పాటలలోని ఒకపాట యొక్క మొదటి పంక్తిలో – “ఓ మనసా! నీ నిజనికేతనమునకు పొమ్ము!” అని ఉంటుంది.

మనం ప్రస్తుతం ఉన్నది మన నిజస్థానంలో కాదు. మన స్థానం వేరే చోట ఉన్నది. అంటే మన స్థానం ఎక్కడో పైన ఉన్న స్వర్గంలో ఉన్నదని కాదు. అది మన లోపలే ఉన్నది. జీసస్ క్రీస్తు చెప్పిన విధంగా “స్వర్గరాజ్యము నీ లోపలే ఉన్నది.” కురుక్షేత్ర సంగ్రామ మధ్యమున గీతాబోధ చేయుచూ శ్రీకృష్ణుడు భగవద్గీతలోని 18వ అధ్యాయం 61వ శ్లోకంలో అర్జునునకు ఈ విధంగా చెప్పారు:

**ఈశ్వరస్సర్వ భూతానాం హృద్దేశేర్జున తిష్ఠతి ।**
**భ్రామయన్ సర్వ భూతాని యంత్రా రూఢాని మాయయా ॥**

“అర్జునా! సర్వజీవుల హృదయములలో నివసించుచూ, భగవంతుడు వారిని యంత్రముపై నున్నవారివలె తన మాయచే గిర గిర త్రిప్పుచున్నాడు.”

మన లోపలనే ఉన్న దానిని వదలుకుని ప్రాపంచికపు భోగభాగ్యాల వైపు, సుఖాల వైపూ పరుగిడినట్లయితే, మన జీవితమే వృథా అవుతుంది. జీసస్ చెప్పిన విధంగా స్వర్గధామంలో ఉన్న మన తండ్రి (భగవంతుని)వలె మనము గూడా పరిపూర్ణత్వాన్ని పొందుటకే ఈ మానవజీవితం మనకు లభించినది.

శ్రీరామకృష్ణుని దర్శించినపుడు వివేకానందస్వామి పాడిన రెండవ పాటలో ఈ విధంగా ఉన్నది:

2

# ఆధ్యాత్మిక జీవనమునకు అంతరాయములు

మన నిజస్థానానికి మరలి రమ్మనే ఆంతరంగపు పిలుపు వినిపించినా, బాహ్యప్రపంచపు ఆకర్షణ ఎంత తీవ్రంగా ఉంటుందంటే, బయటి గొడవలలో, ప్రభంజనంలో ఆంతరంగపు పిలుపు పేలవంగా తోస్తుంది. కానీ ఆ లోపిలుపు వినవలెనన్న దీక్షగలవారికి మాత్రం బాహ్యప్రపంచపు గొడవ కొద్దిసేపు సద్దుమణగగానే, తళుక్కుమని లోపలనున్న సత్యం క్షణకాల దర్శనాన్ని ఇస్తుంది. ఈ విధంగా జరుగుతున్నప్పుడు కనీసం కొద్దికాలమైనా బాహ్య ఆకర్షణలచే మన మనస్సును ఆవరించనీయము. ఆ సమయంలో "బాహ్యప్రపంచంలో కొద్దిగా పైసలు సంపాదించుకుంటున్నాం కానీ, నిజనికేతనములో, నిజగృహంలో, అనంతనిధి నాకోసం వేచియున్నది" అని గ్రహించగలుగుతాము. కానీ విచారకరమైన విషయమేమంటే దురదృష్టవశాత్తూ, ఈ బయటి ప్రపంచం నుండి లభించే ఆ కొద్ది పైసలు ఎంత ప్రలోభాన్ని కలుగజేస్తాయంటే, లోపలికి నిరంతరం చూడనివ్వకుండా ఆ ప్రలోభం అడ్డుపడుతుంది. నిజముగా ఆధ్యాత్మిక సాధనయందు తీవ్రతగలవారు మాత్రం "బాహ్య ప్రపంచపు ఆకర్షణలు ఇకచాలు; ఇక నేను తీవ్రసాధన చేసి, నాలోని ఆధ్యాత్మిక నిధిని పొందగలిగే ఉన్నత స్థితికి చేరుకోవాలి" అని అనుకుంటారు. ఈ స్థితిని చేరుకుని సాక్షాత్కారం పొందినవారు మాత్రమే అమృతత్త్వాన్ని, అనంతశాంతిని,

అఖండానందాన్ని పొందగలరు. సాధనయందు తీవ్రతగలవారు, వివిధ బాహ్య ఆకర్షణలనుండి మనస్సును మరల్చే ప్రయత్నాలు చేసి, ఆత్మ విచారణ, అంతరంగ – శోధన నిరంతరం చేస్తుంటారు.

మనమంతా ఆధ్యాత్మిక సాధనయందు నిజంగా తీవ్రత గలవారమనే అనుకుందాం. విచక్షణ ద్వారా మన నిజతత్వాన్ని కొంతవరకు అవగాహన చేసుకోగలమని ఈపాటికే మనకు తెలిసింది. ఆ విచక్షణ ద్వారా, పరమ సత్యము "తత్వమసి" (నీవే అది) అని, "అహం బ్రహ్మాస్మి" అని, "ఆత్మ ఒక్కటే నిత్యము" అని అర్థమవుతుంది. మనకు ఈ ప్రపంచంలో కనిపించేదంతా మాయాస్వరూపమే. మన లక్ష్యం పరమగమ్యమును చేరటం అయినప్పుడు దానిని సాధించడం ఎలా? మాయా తెరను త్రెంచివేసి మారిపోయే ఈ ప్రపంచం వెనుక స్థిరంగా నెలకొనివున్న నిత్యసత్య స్వరూపమైన బ్రహ్మమును కనుగొనవలెను. కానీ ఇది చెప్పుటకు సులభముకాని ఆచరణలో లక్ష్యసాధన చాలా కష్టం.

మనకు కలిగే అంతరాయాలలో కొన్ని ముఖ్యమైనవి ఉన్నాయి. వాటిలో అనాత్మకు గల బంధం మొదటిది. ఢిల్లీ రామకృష్ణ మఠంలో జరుపబడే భక్తసమ్మేళనం లేక ఆధ్యాత్మిక సాధనా సమావేశములో ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తిపరమైన కార్యక్రమములతోపాటు కొద్ది సమయం ధ్యానం కూడా జరుపబడుతుంది. ఆ ధ్యానం చేసేటప్పుడు, అనాత్మకు సంబంధించిన అన్నిటినుండి విడివడవలెనని సలహా ఇవ్వబడుతుంది. అనాత్మకు బద్ధులమై ఉన్నందున ఈ ప్రపంచం వెనుకగల ఆధారభూతమైన సత్యతత్వమును దర్శించలేకున్నాము. ఒక ఉదాహరణ చూద్దాం: ఒకరు బంగారు ఆభరణాల పెట్టెను కొన్నారని అనుకుందాం. ఆ పెట్టెలోపల అత్యంత విలువగల ఆభరణాలున్నాయి. పెట్టెవాటిని

# 3

# ఆధ్యాత్మిక జీవనమునకు దోహదకారులు

మహానుభావుడైన వివేకానందస్వామి ఆధ్యాత్మిక సాధనలో భావన (ఊహ)ల పాత్ర గురించి చెప్పిన మాటలను తలచుకుందాం. పరిపూర్ణ స్థితికి అతి సామీప్యంలో ఉన్నట్లుగా భావించుకున్న ఎడల పరిపూర్ణ స్థితికి దగ్గరవుతావు. సమన్వయ స్థితిని పొందుతూ ఆధ్యాత్మిక ప్రకాశంచే నీలోని ఉత్సాహం, క్రియాశీలక శక్తి పెరగడం గమనిస్తావు.

లక్ష్యాన్ని ఇప్పుడే సాధించలేకపోవచ్చు. అంతమాత్రాన పరిపూర్ణులమని ఊహించుకోకూడదని ఏమీలేదు. ఈ విషయంపై ఒక విమర్శకూడా చేయవచ్చు. "భావనల గురించీ, స్వయంసూచనల గురించి ఎందుకు ఆలోచించాలి?" వాటిద్వారా పరమగమ్యానికి ఏ విధంగా చేరువవుతాము? ఈ విషయంపై వివేకానందస్వామి ఏమి చెప్పారంటే "పరిపూర్ణత్వానికి అతి సామీప్యస్థితిలో ఉన్నట్లుగా నిన్ను నువ్వు ఊహించుకో." ఈ భావన, ఈ స్వయంసూచన ఒక నిర్దుష్టమైన వేదాంత భావనపై ఆధారపడియున్నది. ఈ ప్రపంచమునకు ఆధారభూతమైన పరమసత్యము ఐక్యత అనీ ఏకత్వమని ఈ వేదాంత భావన బోధించును. ప్రతిచోట మనము వైవిధ్యాన్నే చూస్తూ ఉంటాము. స్వయంసూచన సహాయముతో వైవిధ్యపు తెర వెనుకగల ఏకత్వమును దర్శించగలగాలని ఈ వేదాంత భావన బోధిస్తుంది. కాబట్టి అటువంటి స్థిరమైన వేదాంత

భావన ఆధారంగా గల స్వయంసూచన మనకు మార్గదర్శకంగా ఉండటమేకాక లాభదాయకంగా ఉంటుంది. కాబట్టి అటువంటి భావనలకు స్వాగతం పలకాలి.

మన ప్రాచీన ఋషులు మన బుద్ధి నీచస్థితికి దిగినప్పుడు దోషములు కలుగుతాయని తెలియజేశారు. అందువలన మన అంతఃకరణ పూర్తిగా పరిశుద్ధమవ్వాలి. మనలో చాలామందికి ఈ అంతఃకరణ పరిశుద్ధముగా ఉండదు. రాజస, తామస గుణములతో గూడిన మాలిన్యములతో నిండిన అంతఃకరణను పరిశుద్ధము చేసుకొనుటకు ప్రయాసపడవలెను. ఇచటకూడ స్వయంసూచన సహాయకారి కాగలదు. మన కాలిలో గుచ్చుకొన్న ముల్లును మరొక ముల్లు సహాయముతో తీసివేశాక ఆ రెంటిని పారవేయవచ్చు. స్వయంసూచనల సహాయంతో మనలో సూక్ష్మమైన, ఉన్నతమైన, ఆలోచనలను ఉత్పాదన చేసుకొనవచ్చు. ఆ ఉన్నతభావాల సహాయంతో భావాతీత స్థితికీ, క్రమక్రమంగా ప్రత్యక్ష అనుభూతికి చేరువవుతాము. “నేటి భావనలే రేపటి సాక్షాత్కారమని” అంటారు. “యద్భావం తద్భవతి.” ఏ విధంగా భావిస్తే ఆ విధంగా అవుతాము అని అంటారు. కాబట్టి పవిత్రమైన ఆలోచనలు చేస్తూ పరిపూర్ణత్వాన్ని పొందామని భావిస్తూ ఉన్నట్లైతే ఆ భావనలు పరమగమ్యం వైపు మనలను చేర్చేందుకు సహాయపడగలవు. ఇక ధ్యానం యొక్క పాత్ర ఏమిటి అన్న దాని గురించి చూద్దాం. మనమంతా ధ్యానం చెయ్యాలి. సమర్థులైన ఆధ్యాత్మిక గురువులద్వారా ఆధ్యాత్మిక మార్గం గురించి తెలుసుకొన్న శిష్యులకు, మంత్రదీక్షా సమయంలో దయ, అనుగ్రహంతో గురువు సిద్ధి బీజ మంత్రమును అనుగ్రహిస్తారు. సద్గురువు ఈ విధంగా బోధిస్తారు: “వీరే మీ ఇష్టదైవం, ఈ ఇష్టదైవంపై ధ్యానిస్తే కాలక్రమేణా

# 4

# వివేకవైరాగ్యములు, షట్సంపత్తి, ముముక్షుత్వము

మనమే బ్రహ్మము; సచ్చిదానంద పరబ్రహ్మ స్వరూపము అనే బ్రహ్మచైతన్య భావనను నిరంతరం అంటిపెట్టుకుని యుండుటకు తగిన కృషి చేయవలెను. ఆ చైతన్యభావనను ఎల్లప్పుడూ కలిగియుండవలెను. మనలోని దివ్యతత్వమును గురించి తెలుసుకొనవలెను. మన నిజ, ఆత్మ తత్వము ననుసరించి జీవించుటకు ప్రయత్నించవలెను. ఆ విధంగా లేనట్లైతే, మన మనస్సును రకరకాల లౌకిక ప్రలోభములు, ఆకర్షణలు వశం చేసుకొను ప్రమాదము కలదు. ఆత్మస్థాయిలో ఉండనట్లైతే క్రింది స్థాయి అయిన "నేను" లోనే ఉండటం జరుగుతుంది.

తమ నిజతత్వము గురించి తెలుసుకొనుటకు ఏ విధమైన ఆతృత చూపని చాలామంది జనుల గురించి మనకు అనవసరము. సత్యాన్వేషణ తత్పరులు, ముక్తిసాధనకు కృషిచేయు సాధకుల గురించే మనకు కావాలి. అటువంటి సాధకులు తమ ఆధ్యాత్మిక ప్రయత్నములలో ఎన్నడూ నిర్లక్ష్యము చూపరాదు. వారు "బ్రహ్మనిష్ఠ" అనునది కలిగియుండవలెను. అది లేనట్లైతే, వారు అజ్ఞానంతో కప్పబడే అవకాశం ఉంది. ఈ అంశంపై వివేకచూడామణి 324వ శ్లోకములో ఏమి చెప్పబడియున్నదో చూద్దాము:

**"యథా ప్రకృష్టం శైవాలం**
**క్షణ మాత్రం న తిష్ఠతి**

**ఆవృణోతి తథా మాయా**

**ప్రాజ్ఞం వాపి పరాన్ముఖమ్!"**

నీటిపై దట్టముగ క్రమ్ముకొను నాచును తీసివేసినా మరల వెంటనే నీటిపై క్రమ్ముకొను విధంగా, ఆత్మధ్యాన విముఖుడైన మానవుని, అతనెంత తెలివిగలవాడైనా – మాయ, ఆవరించుచునే ఉండును.

ఇది కూడా చాలా ముఖ్యమైన విషయం. నీటిపైన ఉండే నాచును తీసివేసినా, క్షణకాలంలో ఖాళీస్థలాన్ని కప్పివేసి నీటిపై నాచు మరల వచ్చేవిధంగా, అజాగ్రత్తగా ఉన్న ఎడల, మాయకూడా మన మనస్సును కప్పివేస్తుంది. మానవుడు తెలివైనవాడైనా జాగరూకుడై ఉండనట్లైతే మహామాయ ప్రభావము నుండి తప్పించుకొనలేడు. శంకరాచార్యులవారు ఇక్కడ ముఖ్యంగా చెప్పినదేమంటే, పరమగమ్యాన్ని చేరదలచుకున్నవారు అంతరవలోకనం గలవారు కావాలి గానీ బాహ్యముఖులై ఉండరాదు. చాలామంది సాంప్రదాయ సంబంధమైన మతావలంబులుగా ఉంటారు. కానీ అది నిజమైన ఆధ్యాత్మికత కాదు. అందరికొరకు ఉద్దేశించబడినదీ కాదు. ఆధ్యాత్మికత కొద్దిమంది అర్హులైనవారికి మాత్రమేగాని అందరికోసము కాదు. భగవద్గీత 7వ అధ్యాయములోని 3వ శ్లోకంలో చెప్పబడిన విధంగా –

**"మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే ।**

**యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః" ॥**

అనేక వేలమంది మనుష్యులలో ఏ ఒకానొకడో మోక్షసిద్ధికై యత్నించుచున్నాడు. అట్లు ప్రయత్నించు అనేకమందిలో ఎవరో ఒకరు మాత్రమే నన్ను (పరమాత్మను) వాస్తవముగా తెలుసుకొనగలుగుతున్నారు.

## 5

# జప సాధన

శ్రీరామకృష్ణుల ప్రత్యక్ష శిష్యులలో ఒకరైన తురీయానందస్వామి అమెరికాలో ఉండగా, ఒక విద్యార్థి మనస్సును వశంలో ఉంచుకొనుట గురించి వారిని ప్రశ్నించారు. తురీయానందస్వామి బదులు చెబుతూ, “సాధారణంగా మన మనస్సుపై పై పొరలలో వచ్చే ఆలోచనలు మాత్రమే మనకు తెలుస్తాయి. కానీ యోగాభ్యాసం చేత మనస్సులోని లోపలి పొరలలో గల భావాల గురించి తెలుసుకొనవచ్చును. మనస్సును పరిశీలిస్తూ, విచారించుటవలన, మనస్సు యొక్క బాహ్య చైతన్యమును దాటి లోతుకు వెళ్ళి, అచట జరుగుచున్నది తెలుసుకొనవచ్చును. అనేక సంస్కారాలు, గుప్తంగా ఉన్న కోరికలు, అచట నిలవయుండి, బయటకు వెలువరింపబడే అవకాశము కొరకు ఎదురు చూస్తుంటాయి. ఆత్మ పరిశీలన వలన, అవి పైకి వచ్చేలోపల వాటిని తెలుసుకొనగలుగుతాము. ఇది చాలా ప్రధానమైన విషయం. ఎందువల్లనంటే ఒకసారి ఒక ఆలోచన బయటకు వెలువరించబడితే, దానిని స్వాధీనం చేసుకొనుట అతికష్టము. కాని ప్రారంభదశలో దాన్ని వశం చేసుకోవటం చాలా సులభం. ఒక విత్తనాన్ని నాశనం చేయటం సులభం. కాని అది మొలకెత్తి పెరిగి, పెద్ద వృక్షం అయిన తరువాత దాన్ని నశింపజేసేందుకు గొప్పశక్తి ప్రయత్నం కావాలి. కావున మనకు కలిగే కోరికలను ఇంకా బాగా రూపొందని

ప్రారంభదశలోనే నియంత్రణ చేయాలి. ఇదే మనస్సును వశం చేసుకునే సులభ సూత్రం.”

తురీయానంద స్వామి – మన మనస్సులోని పై పొరల గురించి మాత్రమే మనకు తెలుసునని చెప్పారు. జపసాధన, ధ్యానంవల్ల మనస్సు యొక్క చైతన్యపు పొరలను చొచ్చుకుని లోతునకు వెళ్ళి అచటనుండి బయల్వెడలనున్న కోరికల గురించి తెలుసుకొనగలుగుతాము. ఈ కోరికలు మొలకెత్తి వటవృక్షములుగా ఎదుగకుండా చేయుటవలన తప్పక మంచి శ్రేయస్సు కలుగును. తురీయానందస్వామి చెప్పిన విధంగా ఈ కోరికలు పెద్దవృక్షము కాకుండా చేయుటకు తీవ్రకృషి జరుపవలెను. ఒకసారి ఆలోచన పైకివచ్చి మనస్సును పట్టుకొన్నదంటే ఆ పట్టునుంచి మనస్సును తప్పించటం చాలా కష్టం. జపసాధన వల్ల మనస్సులోని అంతర్గత చైతన్యపు పొరల గురించి తెలుసుకొనగలుగుదుము. మనస్సు యొక్క అంతర్గత పొరలలో ఈ జన్మలోని వివిధ కర్మల సంస్కారములు, పూర్వజన్మ కర్మల సంస్కారములు భద్రపరచబడియున్నవి. అవి పైకివచ్చి మనల్ని ఎదుర్కొనేలోపల వాటిని అవ్యక్త స్థితికి త్రుంచివేయవలెను. ఆ విధంగా చేయగలిగితే మనస్సుపై పూర్తి ఆధిపత్యం సిద్ధిస్తుంది.

ధ్యానంలో కూర్చున్నప్పుడు అప్పుడప్పుడు వివిధ రకముల చెడు ఆలోచనలు వస్తూ ఉంటాయి. వీటినుండి తప్పించుకునే మార్గమున్నదా? మనస్సుకు వివిధమైన పొరలు ఉన్నాయి. చైతన్యపు పొర, సూక్ష్మ చైతన్యపు పొర, అచేతనపు పొర వంటి పొరలున్నాయి. మనలో చాలామందికి కలిగిన అనుభవం వలన అవాంఛనీయమైన ఆలోచనలన్నీ మనస్సు యొక్క సూక్ష్మచైతన్యపు పొరనుంచి కలుగుతున్నాయని తెలుసు. ధ్యానసమయంలో ఇటువంటి అవాంఛనీయమైన ఆలోచనలు కలుగుతున్నాయంటే మనలో

6

# వాసనలను నియంత్రించటం ఎలా?

ఒక్కోసారి మన మనస్సులోని సూక్ష్మ – చైతన్యపు పొరలనుండి అపవిత్రపు ఆలోచనలు; భావాలు రేకెత్తుతాయి. అటువంటి అవాంఛనీయ భావాలు కలిగినప్పుడు, మనలోగల ప్రియాతిప్రియమైన ఇష్టదైవముతో “ఓ పరమాత్మా! నేను నిస్సహాయుడను. ఈ అపవిత్ర భావనలు, సంస్కారములు నావికావు. అవి నీకు చెందినవే. నాకున్నవన్నీ నువ్వు ఇచ్చినవే. కావున నేను నిస్సహాయుడను” అని మనవి చేయాలి.

ఈ సందర్భంగా భగవాన్ శ్రీకృష్ణపరమాత్మ, మహావిషసర్పమైన కాళీయుని కథ స్మరణ చేసుకోవాలి. భాగవతంలోని కథలో కాళీయుడనే భయంకర విషసర్పం, యమునా నదిలో అల్లకల్లోలం సృష్టించి, నీటినంతా విషమయం చేసింది! శ్రీకృష్ణ పరమాత్ముని భక్తులు ఆ సర్పాన్ని సంహరించవలసినదిగా ఆయనను ప్రార్థించారు. పరమదయాళువైన శ్రీకృష్ణుడు వారి ప్రార్థనలనాలకించి, వారిని రక్షించుటకు వచ్చాడు. ఆయన నదిలోకి దూకి, ఆ విషసర్పపు పడగలపై ఎడతెరిపిలేని నృత్యం గావించాడు. ఆ స్వామి పాదఘట్టనలకు తాళలేక విపరీతమైన బాధతో సర్పం విషపు రక్తమును కక్కింది. ఈ కాళీయుడు, పూర్వజన్మలో చాలా మంచి పనులు చేసి, పుణ్యమును సంపాదించుకొనియుండాలి. లేనట్లైతే, పరమపవిత్రమైన అవతారమూర్తియగు శ్రీకృష్ణుని పాదస్పర్శ ఏవిధంగా కలుగుతుంది? ఆ కాళీయుడు అపరిమితమైన బాధచెందుతూ, శ్రీకృష్ణుని సమక్షమున వారి

పాదపద్మములవద్ద శరణుపొంది, “ఓ భగవాన్! నేను నీ పాదాలకు అంకితమై శరణుపొందుటయే కాదు, నీకు నేను కొంత సమర్పిస్తున్నాను. భక్తులు నీకు అనేక రకముల వస్తువులు సమర్పిస్తారు. కానీ నీకు సమర్పించుటకు నావద్ద ఈ విషపూరిత రక్తం తప్ప వేరేమీలేదు. ఇదిగూడా విశ్వానికంతా సృష్టికర్తవైన నీవిచ్చినదే కదా! కనుక, దానినే నీ పాదపద్మముల వద్ద సమర్పిస్తున్నాను.” ఆ విధంగా కాళీయుడు అంతకంటె మంచి వస్తువేదీ కృష్ణునికి సమర్పించుటకు తనవద్ద లేదని విచారించాడు.

ఈ శ్రీకృష్ణ – కాళీయుల కథలోని ఆధ్యాత్మిక అంతరార్థం ఏమంటే మనలో మంచి, చెడు, సర్వమూ ఆయనకు సర్వసమర్పణ బుద్ధితో సమర్పించాలి. అటువంటి పూర్ణశరణాగతి దృక్పథంతోనే భగవంతుని చేరాలి.

ఇంతకుముందు చెప్పినవాటిలో ప్రాపంచిక ప్రభావమును తగ్గించటం గురించి చెప్పుకున్నాము. మనం నివసించే ఈ సంఘము, వాతావరణము వివిధరకముల అవాంఛనీయ, ప్రాపంచిక ప్రభావములతో పూర్తిగా నిండియున్నది. వాటినుంచి మనం తప్పించుకోలేము. మన పురోభివృద్ధిని ఆటంకపరచే ప్రభావాన్ని తగ్గించుటకు ప్రత్యేక కృషి చేయనట్లైతే ఈ జీవితంలో పరమగమ్యమును చేరుట అసాధ్యం. ప్రాపంచిక ప్రభావమును తగ్గించవలెనంటే మన క్రియాశీలక జీవితములోని ప్రతి క్షణమును ఆధ్యాత్మీకరణ గావించుకొనవలెను. అనగా ప్రతి విషయములోనూ దివ్యత్వమును దర్శించవలెను. పైకి అతి కష్టముగా కన్పించిననూ, ఇది చాలా ఉపయోగకరమైన సాధన. ఈ సాధన ఏ విధంగా చేయాలో, వివేకచూడామణిలోని 316వ శ్లోకములో తెలుపబడింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Antarika+Jeevitaniki+Konni+Margadarsaka+Sutralu**

* * *